పీఎఫ్ మొత్తాన్ని ఎప్పుడు, ఎలా తీసుకోవచ్చో మీకు తెలుసా ?
తాజా బిజినెస్ వార్తలు, ప్రత్యేక కథనాలు, ఆర్థిక సందేహాల నివృత్తి, ఈ-బుక్స్‌కై మీ www.eenadusiri.net చూడండి.

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY
విజయవాడ 20-6-2019 గురువారం సిటీ సంపుటి 45 . సంచిక 311
రూ. 6-50 పేజీలు 16+20
www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

మీరు కలలుకనే ఉద్యోగాల కోసం
ఈనాడు APPOINTMENTS
ప్రతీ మంగళవారం & శుక్రవారం



దిల్లీలో బుధవారం అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ. చిత్రంలో సీతారాం ఏచూరి, శరద్‌పవార్, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఒడిశా, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీఎంలు నవీన్‌పట్నాయక్, నితీశ్‌కుమార్, జగన్‌మోహన్ రెడ్డి, భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, గడ్కరీ

# జమిలి ఎన్నికలపై కమిటీ

- అన్ని పార్టీలతో చర్చలు
- నిర్దిష్ట గడువులోగా నివేదిక
- అఖిలపక్ష సమావేశంలో ప్రధాని మోదీ వెల్లడి
- ఆహ్వానం 40 పార్టీలకు.. వచ్చింది 21 పక్షాలు
- ముందుగానే లేఖ ఇచ్చి సరిపెట్టిన తెలుగుదేశం పార్టీ
- రాలేనని సమాచారమిచ్చిన రాహుల్ గాంధీ

ఈనాడు – దిల్లీ

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకొనేందుకు ఒక కమిటీ వేయాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. బుధవారం ఇక్కడి పార్లమెంటు ప్రాంగణంలోని గ్రంథాలయ భవనంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కమిటీ భాగస్వాములందరితో చర్చలు జరిపి నిర్దిష్ట గడువులోగా నివేదిక ఇస్తుందని వెల్లడించారు. (మిగతా 2లో)



## ఐదేళ్లైనా హామీగానేనా!

- 'ప్రత్యేక హోదా'ను అఖిల పక్షంలో ప్రస్తావించిన సీఎం జగన్
- ఇలాగైతే పార్లమెంటును ఎవరు గౌరవిస్తారని ప్రశ్న
- పార్టీ ఫిరాయింపుల చట్టంలో సవరణలకు పిలుపు
- జమిలి ఎన్నికలకు వైకాపా మద్దతు

2లో

## భాజపాలోకి నలుగురు తెదేపా రాజ్యసభ సభ్యులు?

- మరికొందరు సీనియర్ నేతలూ..
- రాజకీయ వర్గాల్లో చర్చ

ఈనాడు, అమరావతి: తెదేపాకు చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులతోపాటు, కొందరు మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు భాజపాలో చేరతారని విస్తృత ప్రచారం జరుగుతోంది. నలుగురు ఎంపీలతోపాటు గుంటూరు జిల్లాకు చెందిన ఒక మాజీ మంత్రి, మరో మాజీ ఎమ్మెల్యే, అనంతపురం జిల్లాకు చెందిన ఒక మాజీ ఎంపీ, (మిగతా 2లో)

## రవాణా భారం నుంచి ఇక విముక్తి

- త్వరలోనే ఏక అనుమతి విధానం
- తెలంగాణ, ఏపీల ఒప్పందానికి మార్గం సుగమం!

5లో

## స్పీకర్‌గా ఓం బిర్లా ఏకగ్రీవం



- సంపూర్ణంగా సమర్థించిన అఖిలపక్షాలు

10లో

## తదుపరి వ్యూహమే కీలకం!

- నేడు పోలవరానికి సీఎం జగన్
- తొలిసారి సందర్శన

2లో

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే 'అమ్మ ఒడి'

- ప్రైవేట్ బడుల్లో అమలుపై నిర్ణయం తీసుకోలేదు: మంత్రి బుగ్గన

2లో












Eenadu epaper



తల్లిని చక్రాల కుర్చీలో కూర్చోబెట్టుకుని ఆలయం వెలుపలకు వస్తున్న మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు. చిత్రంలో ఆయన కుటుంబ సభ్యులు

## అమాత్యుడైనా.. అమ్మకు కొడుకే

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో కలిసి బుధవారం చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్నారు. వృద్ధాప్యం కారణంగా నడవలేని స్థితిలో ఉన్న తన మాతృమూర్తిని చక్రాల కుర్చీలో ఆలయానికి తీసుకువచ్చారు. దర్శనానంతరం మంత్రి వెలంపల్లి స్వయంగా చక్రాల కుర్చీని నెట్టుకుంటూ తీసుకువెళ్లారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

# గ్రామ వలంటీర్లు 2 లక్షలు!

- ప్రతిపాదించిన పంచాయతీరాజ్ శాఖ
- ఎంపిక, విధివిధానాలపై త్వరలో ఉత్తర్వులు

ఈనాడు - అమరావతి

గ్రామాల్లో ప్రతి యాభై కుటుంబాలకో వలంటీర్ చొప్పున రాష్ట్రవ్యాప్తంగా రెండులక్షల మంది అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో వలంటీర్లు కీలక భూమిక పోషించనున్నారు. ఈ వ్యవస్థ ఆగస్టు 15 నుంచి అమలులోకి వస్తుందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ప్రభుత్వ ఆదేశాలపై జిల్లా, మండలాల వారీగా కుటుంబ వివరాలు సేకరించి ఎందరు వలంటీర్లు అవసరమవుతారో ప్రతిపాదించారు. మైదాన ప్రాంతాల్లో ఇంటర్, గిరిజన ప్రాంతాల్లో పదో తరగతి విద్యార్హతగా అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకొని మండల స్థాయిలో ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తారు. ఇందులో తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహక అధికారిని భాగస్వాములను చేయనున్నారు. దరఖాస్తులు ఎప్పటి నుంచి స్వీకరించనున్నారు, ఇందుకోసం అనుసరించే విధానం, అభ్యర్థుల ఎంపికలో రిజర్వేషన్లు తదితర అంశాలపై రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులిచ్చే వీలుంది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి వెళ్లిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి కార్యాలయం వడపోసి మార్పులుచేర్పులతో జీవో విడుదల చేయనుంది. గ్రామ వలంటీర్ల ఎంపిక, వ్యవస్థ అమలుకు సన్నద్ధం కావాలని పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ గిరిజాశంకర్ బుధవారం సచివాలయం నుంచి వివిధ జిల్లాల జడ్పీ కార్యనిర్వాహక అధికారుల, జిల్లా పంచాయతీ అధికారుల, జిల్లా పరిషత్ అభివృద్ధి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోనూ ఆదేశించారు.

### పురపాలికల్లోనూ మొదలైన కసరత్తు..

పట్టణాల్లోనూ వలంటీర్ల నియామకంపై కసరత్తు మొదలైంది. 60వేల మందికి పైగా అవసరమవుతారని ప్రతిపాదనలు పంపిన అధికారులు తదుపరి చర్యలపై దృష్టిపెట్టారు. దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక కోసం కమిటీల ఏర్పాటుపై మార్గదర్శకాలు రూపొందించారు.

ఆలయ గోపురాలు, ద్వారాలకు అమర్చే రాగి కలశాలు, తొడుగులు బుధవారం యాదాద్రికి చేరాయి. వీటిని మహాబలిపురంలో తయారుచేయించారు.

ADMISSIONS IN AP/TS/KA/TN-2019
MBBS
BDS / Ag.BSc
Contact: 80085 45383

ADMISSION GUIDANCE FOR
MBBS, BDS, B.V.Sc, Ag. BSc, BHMS, BAMS.
at Very Low Package. CONTACT:
95535 35222 / 99487 57444

KAZAKH NATIONAL UNIVERSITY (ALFARABI)
MBBS
Almaty, Kazakhstan. Estd: 1934
★ Largest & No.1 Ranking Govt University
★ Top 207 in the World (Check yourself in Google)
★ Fully English Medium ★ Only 5 yrs Duration
Authorised Indian Representative: APEX CONSULTANTS
# 203, Arunodaya Apts., St., No. 15, Himayathnagar, Hyderabad-29. © 93913 47248
© 9542895450, 9603487805, 9640872456, 9000225820

## తమిళనాడులో 'ఉగ్ర' దాడులకు కుట్ర?

- చెన్నై జైలులోని ఉగ్రవాదుల్ని విచారించిన ఎన్ఐఏ

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో ఉగ్ర దాడులకు కుట్ర జరిగినట్లు తెలియడంతో చెన్నైలోని పుళల్ కేంద్ర కారాగారంలోని కొందరు ఖైదీలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు విచారించారు. శ్రీలంక బాంబు దాడుల సూత్రధారితో సంబంధాలు ఉన్నట్లు భావించిన ముగ్గురిని ఈ నెల 12న ఎన్ఐఏ అధికారులు కోయంబత్తూరులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మదురైలోనూ సోదాలు నిర్వహించి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. చెన్నై కారాగారంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉండే వక్రుద్దీన్, బన్నా ఇస్మాయిల్, బిలాల్ మాలిక్ అనే ఉగ్రవాద ఖైదీలను సుమారు ఐదు గంటలు ఎన్ఐఏ అధికారులు విచారించిన విషయం తాజాగా వెలుగుచూసింది.

### ప్రముఖుల హత్యా కుట్ర కేసుల్లో..

భాజపా సీనియర్ నేత అడ్వాణీని హత్య చేసేందుకు కోయంబత్తూరులో జరిగిన కుట్ర, మదురైలో వంతెన కింద బాంబులు అమర్చిన ఘటన, తమిళనాడులోని హిందూ సంస్థల ప్రముఖుల హత్య కేసులతో ఈ ముగ్గురికీ సంబంధం ఉండటం గమనార్హం. శ్రీలంక బాంబు దాడుల్లో వీరికి ప్రమేయం ఉందా? తమిళనాడులో దాడులకు కుట్రపన్నారా? అనే కోణంలో విచారణ జరిపినట్లు సమాచారం. ఈ ముగ్గురూ తమిళనాడులో బాంబు దాడులకు కుట్ర పన్నినట్లు కోయంబత్తూరులోని పోతనూర్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## భవిష్యత్తులో ఏపీ ఎడారే!

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అక్రమం: తులసిరెడ్డి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: తెలంగాణలో నిర్మించిన అక్రమ ప్రాజెక్టుల కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎడారిగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి ఆందోళన ప్రకటించారు. బుధవారం కడపలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ సర్కారు అక్రమంగా నిర్మించిందని ఆయన ఆరోపించారు. ఫలితంగా ఏపీ ఎడారిగా మారనుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతున్నందున.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి జగన్ వెళ్లటం సరికాదని.. దానికి తమ పార్టీ అభ్యంతరం తెలుపుతోందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

LOVELY PROFESSIONAL UNIVERSITY
Transforming Education Transforming India
Think BIG
Ministry of Agriculture
Government of India
LPU IS THE FIRST PRIVATE
UNIVERSITY/ COLLEGE IN INDIA
TO GET THE ICAR ACCREDITATION
https://icar.org.in/content/proceedings-xxii-meeting-national-agricultural-education-accreditation-board
AGRICULTURE PROGRAMMES
B.Sc. (Hons.) Agriculture
B.Sc. (Hons.) Food Tech.
B.Sc. (Nutrition & Dietetics)
M.Sc. (Nutrition & Dietetics)
B.Sc. (Hons.) Biotechnology
M.Sc. (Hons.) Biotechnology
B.Sc./M.Sc. (Hons.) Microbio.
B.Sc./ M.Sc. (Forensic Sci.)
B.Tech. - ECE, CSE, IT, Mechanical Engineering (ME), ME -Mechatronics, Aerospace Engg., Automobile Engg., Electrical Engg., Electrical & Electronics Engg., Civil Engg., Biotech (BT), Food Technology, Biomedical Engg. (BE), Chemical Engg. (CHE), Petroleum Engg. M.Tech. (Full Time)
LAST DATE OF ADMISSION WITH SCHOLARSHIP:
30th JUNE 2019
SCHOLARSHIP OF UPTO ₹ 2.88 LAKH PER STUDENT
Applicants can apply online at www.lpu.in
For last date and other details, refer university website www.lpu.in
Meet our Counsellors in Andhra Pradesh Time: 10 AM to 7 PM Toll Free: 1800-102-4428

| | | |
|---|---|---|
| VIJAYAWADA | #40-1-60, 1st Floor, Chand Imprea, Beside Yes Bank, Benz Circle | 20-30 June |
| NELLORE | Hotel Minerva Grand, Grand Trunk Rd., Saraswathi Ngr., Dargamitta | 20 June |
| GUNTUR | Hotel Geetha Regency, 4th Lane, Arundelpet | 21-23 June |

LOVELY PROFESSIONAL UNIVERSITY (LPU)
Jalandhar-Delhi G.T. Road, Phagwara, Punjab
SMS LPU to 53030 | admissions@lpu.co.in
Toll Free: 1800-102-4428
www.lpu.in

## బంగారం తరలింపుపై విచారణ

దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి

తిరుమల, న్యూస్‌టుడే: పంజాబ్ నేషనల్ బ్యాంకు తరఫున తితిదేకు బంగారం తరలింపులో చోటు చేసుకున్న పరిణామాలపై విచారణ జరిపిస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. తిరుమల శ్రీవారిని మంత్రి హోదాలో తొలిసారిగా బుధవారం దర్శించుకున్న ఆయన.. ఆలయం ఎదుట విలేకరులతో మాట్లాడుతూ... బంగారం తరలింపులో వచ్చిన ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి ఆభరణాల భద్రతపై అపోహలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని, త్వరలోనే అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని వివరించారు. గత ప్రభుత్వం నియమించిన ఆలయ పాలకమండళ్లు రాజీనామా చేయక పోవడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చి తొలగించాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలకు వంశపారంపర్యంగా వస్తున్న అర్చకత్వం కొనసాగింపునకు సంబంధించి సమస్యలు ఉన్నాయని.. వీటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్నారు. మంత్రికి తితిదే వసతి కల్పన విభాగం డిప్యూటీ ఈవో బాలాజీ స్వాగతం పలికి శ్రీవారి దర్శన ఏర్పాట్లతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

## 10 నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు!

ఈనాడు, అమరావతి: శాసనసభ బడ్జెట్ సమావేశాలు జులై 10 నుంచి ప్రారంభమయ్యే అవకాశముంది. సుమారు 25 పనిదినాల పాటు సమావేశాలు నిర్వహించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. నూతన ప్రభుత్వం 2019-20 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 12న ప్రవేశపెట్టే అవకాశముంది. శని, ఆదివారాల్లోను, ఇతర సెలవు దినాల్లోను సమావేశాలకు విరామం ఉంటుంది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే సుమారుగా ఆగస్టు మూడో వారం వరకు సమావేశాలు జరిగే అవకాశముంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ బడ్జెట్ సమావేశాలు 29 పనిదినాలపాటు జరిగేవి. బడ్జెట్ సమావేశాల సందర్భంగానే శాసనసభ, శాసనమండలి సభ్యులకు క్రీడల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల్ని 14 రోజులకే పరిమితం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం దాదాపుగా పాత సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తూ సుమారు 25 పనిదినాలపాటు బడ్జెట్ సమావేశాల్ని నిర్వహించనుంది. దీనివల్ల అన్ని శాఖల పద్దులపైనా విస్తృతంగా చర్చ జరిగే వీలుంటుంది.

## భవిష్యత్తు బాగుండాలని పసికందును కడతేర్చిన తండ్రి



నిందితుడు మంజునాథ్

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: పుట్టిన పాప వల్ల తండ్రి భవిష్యత్తు బాగుండదంటూ జ్యోతిష్యుడు చెప్పాడని.. 45 రోజుల ఆడబిడ్డను గొంతు నులిమి హతమార్చాడో దుర్మార్గుడు. కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లాలోని బూచేనహళ్లి కావల్ వద్ద బుధవారం ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇంట్లో భార్యలేని సమయంలో మంజునాథ్ ఓ జ్యోతిష్యుడితో మాట్లాడాడు. భవిష్యత్తుకు పాప అడ్డంగా ఉన్నట్లు ఆయన చెప్పడంతో మంజునాథ్ వెనుకా ముందు ఆలోచించకుండా వెంటనే పాపను హతమార్చాడని పోలీసులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మంజునాథ్‌ను అరెస్టు చేశారు. జ్యోతిష్యుడి కోసం గాలిస్తున్నారు.

ANDHRA LOYOLA COLLEGE
(Autonomous), VIJAYAWADA
(AFFILIATED TO KRISHNA UNIVERSITY)
B.Sc HOTEL MANAGEMENT
Elig: Inter Any Group Fee: 35,000/- per sem
Highly Paid & Demanded Jobs
FOR ADMISSIONS CONTACT:
91333 40136
79974 56222

GITAM INSTITUTE OF MEDICAL SCIENCES AND RESEARCH
GITAM (DEEMED TO BE UNIVERSITY)
Rushikonda, Visakhapatnam-530045, Andhra Pradesh, India.
GITAM MBBS ADMISSIONS THROUGH DGHS COUNSELING
All the MBBS seats in GITAM Institute of Medical Sciences and Research (GIMSR), GITAM Deemed to be University Medical college for the year 2019-20 will be filled through the NEET 2019 online counseling conducted by Directorate General of Health Services (DGHS), New Delhi. The NEET MBBS aspirant candidates are hereby informed to do the registration by login to the official website http://www.mcc.nic.in. The registration process for 1st round counseling is scheduled from 19 to 24 June, 2019.
Registrar
CONTACT: 9440279462 / 9885011250




Accessories shown in the picture are not part of standard equipment.
Product shown in the picture may vary from actual product. **Conditions apply. ^Based on SIAM figures Apr'18- Mar'19 (cumulative).
BEST DEAL HONDA Buy. Sell. Exchange
ALWAYS WEAR A HELMET WHILE RIDING
Also available: Annual Maintenance Contract** Roadside Assistance** Engine Health Assurance**
Follow us on
Honda is HONDA
Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office: Commercial Complex II, Sector - 49 - 50, Golf Course Extension Road, Gurugram - 122018 (Haryana), India; Website: www.honda2wheelersindia.com; Customer Care: customercare@honda2wheelersindia.com
Honda Exclusive Authorized Dealerships: VIJAYAWADA: Mithra Honda - 8297235235, 0866-2442149; Sri Santosh Honda - 9703123445, 8019669955; Anvita Honda - 9225922599, 0866-6628333; Vihari Honda- 9703247365, 9703218817; GUDIVADA: Pruthvi Honda - 8977185999, 8977803888; JAGGAIAHPET: Mithra Honda - 08297557149/50; MYLAVARAM: Mithra Honda - 8297568888; KAANURU: Sri Santosh Honda - 08666452666, 9618909494; GANNAVARAM: Sri Santosh Honda - 9912195558, 9391935558; VISSANNAPETA: Aishwarya Honda - 08673-272722, 9000866319; TIRUVURU: Sri VenkataSatya Honda - 08673-253446, 8977836666; KAIKALURU: Pruthvi Honda - 08677-225555, 9642854888; MACHILIPATNAM: Nagasai Honda - 9676945616; KANCHIKACHERLA: Sri Spandana Honda - 08678-273066, 8523034242; NANDIGAMA: Apple Honda - 07660867711, 08678-279001; CHALLAPALLI: Annapurna Honda - 8499900065; NUZIVIDU: Srishivani Honda - 7893194444; VUYYURU: Pruthvi Honda - 08676236236, 8142026888; IBRAHIMPATNAM: Leo Honda - 9348686966; KANKIPADU: Sri Santosh Honda - 7901097975; HANUMAN JUNCTION: Anvita Honda-9492225959, 08656-245959.
For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

Eenadu epaper

# ఈనాడు

## ముళ్ల కిరీటం

వచ్చే మూడు దశాబ్దాల్లో విశ్వమానవాళి సంఖ్య రెండు వందల కోట్ల మేర విస్తరించి 970 కోట్లకు చేరనుందంటున్న ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక- 2027 సంవత్సరంనాటికి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశమన్న హోదా భారత్‌కు దఖలు పడుతుందంటోంది. ప్రస్తుతం 143 కోట్లమందితో కిటకిటలాడుతున్న చైనా జనరాశిని ఇంకో ఎనిమిదేళ్లలో అధిగమించనున్న ఇండియాలో 2050నాటికి 164 కోట్లమంది పోగుపడతారని సమితి భవిష్యద్దర్శనం చేస్తోంది. ఇదే ఐరాస మునుపటి అంచనాలకు, సరికొత్త నివేదికాంశాలకు మధ్య ప్రధాన భేదమొకటి ప్రస్ఫుటమవుతోంది. 2015లో వెలుగు చూసిన నివేదిక 2022నాటికి, రెండేళ్లక్రితం వెలువడ్డ అధ్యయనం 2024నాటికి జనాభా ప్రాతిపదికన చైనాను భారత్ తలదన్నుతుందని మదింపు వేశాయి. దేశీయంగా కుటుంబ నియంత్రణ ప్రణాళికలు కొంతైనా అక్కరకొచ్చి గతంలోకన్నా జన విస్ఫోట రేటు మందగించిందనడానికి, ఐరాస అంచనాల్లో చోటు చేసుకున్న మార్పే ప్రబల నిదర్శనం. 2050 సంవత్సరందాకా ప్రపంచ జనాభా వృద్ధిలో సగానికిపైగా ఇండియా, నైజీరియా, పాక్ సహా తొమ్మిది దేశాల్లోనే నమోదుకానుందన్న జోస్యం- వ్యూహాలు మరింత పదునెక్కాల్సిన ఆవశ్యకతను చాటుతోంది. గడచిన తొమ్మిదేళ్ల గణాంకాలు విశ్లేషిస్తే జనసంఖ్య ఒకశాతం వరకు తగ్గిన దేశాల సంఖ్య 27గా లెక్కతేలుతోంది. 2050 సంవత్సరం నాటికి చైనా జనాభా తగ్గుముఖం పట్టనుండగా, భారతీయుల సంఖ్య 27 కోట్లకుపైగా విస్తరించనుందనడం- బహుముఖ సమస్యలు పొంచి ఉన్నాయని హెచ్చరించడమే. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహార నిల్వలు, రవాణా సదుపాయాలు, విద్య, వైద్యం, ఇంధనం, ఇతరత్రా మౌలిక వసతులను అందుబాటులోకి తేవడం గడ్డుసవాలు. పల్లెప్రాంతాల నుంచి వలసల నియంత్రణ, ప్రణాళికాబద్ధంగా పట్టణీకరణ, మానవ వనరుల గరిష్ఠ సద్వినియోగం సాధ్యపడేలా ఉపాధి కల్పన... చురుకందుకోవాలన్నదే మహాజన విస్ఫోటాన్ని కళ్లకు కడుతున్న లెక్కల్లో అంతర్లీన సందేశం!

జనాభా ఇంతలంతలయ్యే కొద్దీ పట్టణాలు, నగర ప్రాంతాలపై తీవ్ర ఒత్తిళ్లు పెరుగుతాయి. 2050 సంవత్సరానికల్లా ప్రపంచ జనాభాలో 68 శాతం పట్టణాల్లో నివసిస్తారని, 2028 నాటికి అత్యధిక జనసంఖ్య కలిగిన నగరంగా దేశరాజధాని దిల్లీ ఆవిర్భవిస్తుందన్న అంచనాలు నిరుడే వెల్లడయ్యాయి. ప్రస్తుతం రమారమి మూడు కోట్ల నివాసితులకు నెలవైన దిల్లీ నగర జనాభా ఇంకో తొమ్మిదేళ్లలో 3.72 కోట్లకు ఎగబాకనుంది. దిల్లీతోపాటు ముంబయి, కోల్‌కతా తదితర మహానగరాల అలవిమాలిన ఇక్కట్ల దృష్ట్యా రేపటి అవసరాలకు తగ్గట్లు శివారు ప్రాంతాల్లో శాటిలైట్ సిటీల నిర్మాణం ఉపయుక్తమన్నది కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచన. నగరాల ముఖచిత్రంలో విశేష అనివార్య మార్పులకు సంబంధించి సంకేతాలు కొన్నేళ్లుగా వెలువడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గృహవసతి, రహదారుల పరికల్పన, సంఖ్యాధిక యువతకు తగిన బతుకుతెరువు చూపించాల్సిన బృహత్తర కర్తవ్య సాధన- ఏ ప్రభుత్వానికైనా కత్తిమీద సామే. జనాభా పెరుగుదలకు దీటుగా తాగునీరు, విద్యుచ్ఛక్తి, స్వాస్థ్య రక్షణ సమకూర్చడమన్నది ఆషామాషీ వ్యవహారం కాదు. పారిశుద్ధ్యం కొరవడితే అంటురోగాలు రెచ్చిపోతాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న జీవనశైలి వ్యాధులు వైద్యబడ్జెట్లకు తూట్లు పొడుస్తున్నాయి. నగరాల వెలుపల శాటిలైట్ సిటీల నిర్మాణ ప్రతిపాదనలకు- ఈ కీలకాంశాలన్నింటి పట్లా సదవగాహనతో కూడిన దీర్ఘకాలిక ప్రణాళిక రచన వెన్నుదన్ను కావాలి. ఆకర్షణీయ నగరాల ప్రణాళికతో తొలిదపా పాలనలో ముందుకొచ్చిన మోదీ ప్రభుత్వం, పునరధికారం సాధించిన దరిమిలా- పట్టణ నవీకరణ పథకాల కార్యాచరణను ఇనుమడించిన ఉత్సాహంతో కదం తొక్కించాలి!

భారత దేశ భౌగోళిక విస్తీర్ణం సుమారు 32లక్షల 87వేల చదరపు కిలోమీటర్లతో పోలిస్తే వైశాల్యంలో అమెరికా ఇంచుమించు మూడింతలు. అక్కడి జనాభా రమారమి 33 కోట్లు, ఇక్కడ 137 కోట్లు! భూవిస్తీర్ణంలో ఇండియాకు రెండింతలు పైబడిన ఆస్ట్రేలియా జనసంఖ్య కేవలం రెండున్నర కోట్లు!! ఇంతటి భారీ వ్యత్యాసం, దేశీయంగా విపరీత జనసాంద్రత- సహజంగానే ఎన్నో సంక్లిష్టభరిత సమస్యల్ని సంక్షోభాలుగా ప్రజ్వరిల్లజేస్తున్నాయి. నీరు, కలప, ఇనుము, రాగి వంటి ప్రకృతి వనరుల లభ్యత తరిగిపోతుండగా- కాలుష్యం, భూసార క్షీణత, అడవుల నరికివేత పెచ్చరిల్లుతున్నాయి. జనాభాలో వృద్ధికి అనుగుణంగా ఆహార ధాన్యోత్పత్తి ఇనుమడించాల్సిన తరుణంలో, వాతావరణంలో పెనుమార్పుల మూలాన అసలుకే ఎసరొచ్చే ముప్పు దాపురించనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో వరి దిగుబడులు తెగ్గోసుకుపోనున్నందువల్ల జొన్న, మొక్కజొన్న, రాగులు, సజ్జ వంటి పంటల సాగును విస్తరించడమే సరైన ప్రత్యామ్నాయం కాగలదంటున్నారు. తిండి ఒక్కటే దేశాన్ని, జాతిని సజీవ చైతన్య స్రవంతిగా తీర్చిదిద్దలేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలవబోతున్న ఇండియాకు ఆరోగ్య, విద్యారంగాల్లో సమధిక పెట్టుబడులు, మహిళా సాధికారతకై విశేష కృషే ప్రాణాధారాలవుతాయి. జనాభా పెరుగుదలను మందగింపజేయడానికి, అభివృద్ధిని ఉరకలెత్తించడానికి అంతకన్నా వేరే మార్గం లేదన్న భారత ప్రజారోగ్య ఫౌండేషన్ (పీహెచ్ఎఫ్ఐ) సిఫార్సు ప్రభుత్వాలకు శిరోధార్యం. తక్కిన దేశాలకు భిన్నంగా యువత అధికంగా కలిగిన భారతావనిలో వృత్తి నైపుణ్యాల పెంపుదలకు, పల్లెల్లో వ్యవసాయ అనుబంధ రంగాల పునరుత్తేజీకరణకు అగ్రప్రాధాన్యం దక్కితేనే- పోటెత్తే జనసంద్ర సవాళ్లను జాతి సమర్థంగా అధిగమించగలిగేది!



పరిటాల పురుషోత్తం




# హామీల అమలు సేద్యం సాగాలిక...

దేశంలో వ్యవసాయ సంక్షోభం విస్తరిస్తోంది. ఈ తరుణంలో సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత ఫలితాలు సాధించి కేంద్రంలో మోదీ ప్రభుత్వం తిరిగి పగ్గాలు చేపట్టడం రైతాంగంలో కొత్త ఆశలు నింపింది. లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు మోదీ ప్రభుత్వం 'పీఎం-కిసాన్' పథకానికి శ్రీకారం చుట్టింది. దాని ప్రకారం దేశంలోని చిన్న రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ఆరు వేల రూపాయలు జమచేస్తుంది. ఎన్నికల అనంతరం ఈ పథకాన్ని రైతులందరికీ వర్తింపజేస్తున్నట్లు మోదీ సర్కారు ప్రకటించింది. ప్రభుత్వ తొలి మూడేళ్ల కాలావధిలో అర్హులైన అయిదు కోట్ల రైతులకు ప్రత్యేక పింఛను పథకాన్ని వర్తింపజేయాలని మంత్రివర్గ మొదటి సమావేశంలోనే నిర్ణయించారు.

ప్రధాన మంత్రి కిసాన్ పింఛను యోజన కింద నెలవారీ పెన్షను కోసం రైతులు మాసానికి వంద రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) సారథ్యంలో కొనసాగే ఈ పథకంలో రైతులు చెల్లించిన మొత్తానికి సమానమైన డబ్బును ప్రభుత్వమూ జమచేస్తుంది. ఇందువల్ల కేంద్ర ప్రభుత్వానికి రూ.10,774.50 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ కార్యక్రమాన్ని లోపరహితంగా అమలు చేయగలిగితే రైతులోకానికి ఎనలేని సాంత్వన దక్కుతుందనడంలో సందేహం లేదు.

### కార్యాచరణే కావాలిప్పుడు...

ఆందోళనకర స్థాయికి చేరిన సేద్య సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకూ వంద రోజుల్లోగా తక్షణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఇప్పటికే వ్యవసాయ మంత్రిత్వశాఖకు మోదీ ఆదేశాలు జారీ చేశారు. రైతన్నల ఆదాయాలు పెంచడమే సేద్య రంగంలో అలుముకున్న అనేక సమస్యలకు పరిష్కారమనడంలో మరో మాట లేదు. దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రవాహం పెరిగి, పంటల ధరలు పాతాళాన్ని తాకడానికి కారణం ప్రభుత్వానికి ఎగుమతులపై సహేతుక దృష్టి కొరవడటమే! 2022నాటికల్లా రైతుల ఆదాయాల రెట్టింపుతోపాటు, వ్యవసాయ ఎగుమతులను ప్రస్తుతం ఉన్న మూడు వేల కోట్ల డాలర్లనుంచి ఆరువేల కోట్ల డాలర్లకు ఇనుమడింపజేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఎగుమతి విధానాన్ని రూపొందించింది. రైతుల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎగుమతులకు చురుకు పుట్టించడంతో పాటు భవిష్యత్ విపణుల విస్తరణకూ సర్కారు దన్నుగా నిలవాలి. పళ్లు, కూరగాయల శుద్ధి చాలా పరిమిత స్థాయిలోనే జరుగుతోంది. అపారమైన ఎగుమతి అవకాశాలున్న ఉత్పత్తులివి. కాబట్టి ప్రభుత్వం పెద్దయెత్తున ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణపై దృష్టి సారించాలి.

సేద్యానికి అదనపు విలువ కల్పించే విషయంలో తొలి అయిదేళ్ల మోదీ జమానా విఫలమైందనే చెప్పాలి. మరో వంక వ్యవసాయేతర రంగాలకు అదనపు విలువ కల్పించే విషయంలో మాత్రం గడచిన నాలుగేళ్లుగా చెప్పుకోదగిన వృద్ధి కనిపిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న తరవాత అయిదేళ్ల కాలంలో రైతుల సగటు ఆదాయాన్ని విశ్లేషిస్తే 0.44 శాతం వృద్ధి మాత్రమే నమోదైనట్లు 2017 మార్చిలో నీతి ఆయోగ్ సమర్పించిన విధానపత్రం స్పష్టం చేసింది. 1993-94 నుంచి చూస్తే 2015-16నాటికి ఈ ఆదాయ వృద్ధి 108.5శాతంగా ఉంది. అంటే రూ.44,027కు ఇనుమడించింది. కార్పొరేట్ విత్తన సంస్థలు తొమ్మిదో దశకం తొలినాళ్లనుంచి విత్తన ధరలను 500 శాతం నుంచి 700 శాతం మేర పెంచాయి. దేశంలో 27 రకాల పంటలు సాగుచేసుకుంటున్న రైతన్నలు పంటనష్టం వల్లగాని లేదా విపణిలో ధరల పతనం వల్లగాని తీవ్రంగా నష్టపోయారు.

### వ్యవసాయరంగంలో అధిగమించాల్సిన సవాళ్లు

పంట నష్టాల బారినపడి కిందటేడు సెనగ రైతులు సుమారు రూ.6,087 కోట్లు నష్టపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకన్నా అతితక్కువ రేటుకే వ్యాపారులు, దళారులు సెనగ పంటను రైతుల వద్దనుంచి కొనుగోలు చేశారు. కంది, మినప పంటలను కనీస మద్దతు ధరకంటే వెయ్యి రూపాయల తక్కువ రేటుకు రైతుల వద్ద నుంచి దళారులు కొనుగోలు చేయడం గమనార్హం.

పంట దిగుబడుల పెంపుపై కనబరచిన శ్రద్ధలో కొంచెమైనా రైతు ఆదాయాల వృద్ధిపై పెట్టకపోవడంవల్లే సమస్యలు ముమ్మరించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పప్పు ధాన్యాలు, నూనె గింజలపై దిగుమతి సుంకాలు ఇబ్బడిముబ్బడిగా పెంచింది. దేశంలో వీటి ఉత్పత్తి చాలినంతగా ఉన్నందువల్ల దిగుమతులను నియంత్రించాలన్న ప్రభుత్వ ఆలోచనే అందుకు కారణం. అయితే అప్పటికే ఆయా పంటల రైతులకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. కనీస మద్దతు ధరను ఒకటిన్నర రెట్లు పెంచుతామని, మొత్తం ఉత్పత్తిని ప్రభుత్వమే సమీకరిస్తుందని గతంలోనే కేంద్ర ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. మద్దతు ధర పరిధిలోకి వచ్చే ఖరీఫ్ పంటలన్నింటికి ఉత్పత్తి వ్యయానికి యాభై శాతం అదనపు మొత్తాన్ని జతకూర్చి కొనుగోలు చేస్తామని 2018నాటి బడ్జెట్ ప్రసంగంలోనే నాటి ఆర్థిక మంత్రి చెప్పారు. కానీ, పంట ఉత్పత్తి వ్యయాన్ని మదింపు వేసే క్రమంలో రైతుల శ్రమకు విలువ కట్టకపోవడం అతిపెద్ద లోపం. ఈ పద్ధతి కొనసాగితే మద్దతు ధరల ద్వారా రైతులకు సరైన న్యాయం జరగదు. ఈ నేపథ్యంలోనే పంట మద్దతు ధరల రూపేణా రైతుకు సంపూర్ణ ప్రయోజనం చేకూర్చేందుకు తాజాగా కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తపరచింది. వ్యవసాయ మార్కెట్లలో పంటలకు చెల్లించే ధరలు మద్దతు ధరకన్నా తక్కువ ఉన్న పక్షంలో తానే పూనుకొని ఆ పంటకు మద్దతు ధర చెల్లించడమో లేక స్వయంగా ఆ ఉత్పత్తిని కొనడమో చేయనున్నట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. కొంత కాలంగా మద్దతు ధర అమలు బాధ్యత మీదంటే మీదంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతలను దులపరించేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నీతి ఆయోగ్ కేంద్ర, రాష్ట్రాలతో నిరంతరం సంప్రతింపులు జరుపుతూ, లోపరహిత మద్దతు ధరల విధానం దిశగా కసరత్తు చేస్తోంది.

### కౌలు రైతులపై చిన్నచూపు

రుణమాఫీ రాజకీయాలు జోరుగా సాగుతున్న కాలమిది. అయితే రుణమాఫీ అన్నది బ్యాంకులనుంచి రైతులు తీసుకున్న అప్పులకే వర్తిస్తుంది. దేశంలో మెజారిటీ రైతులు అసంఘటిత రంగంనుంచే అప్పులు తీసుకుంటున్నారు. ప్రభుత్వాల రుణమాఫీ వల్ల ఇలాంటివారికి ఎలాంటి ప్రయోజనమూ ఉండటం లేదు. నిజానికి ఈ మాఫీ అన్నది తాత్కాలిక ఊరట మాత్రమే. కౌలు రైతులకు చట్టబద్ధత లేకపోవడం తక్షణం దృష్టి సారించాల్సిన ప్రాథమిక సమస్య. కౌలు చట్టంలో ఆ మేరకు మార్పు తీసుకువస్తే తప్ప కోట్లాది కౌలు రైతులకు ఊరట దక్కదు. కానీ ఆ ప్రయత్నాలు జరుగుతున్న జాడలే లేవు. రుణమాఫీ వంటి చర్యలతో వ్యవసాయాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం సాధ్యం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో, సేద్య విధానంలో వ్యవస్థీకృత సంస్కరణల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యపడుతుంది. కనీస మద్దతు ధరల నిర్ధారణ ప్రాతిపదికలను సహేతుకంగా మార్చాల్సి ఉంది. దేశ సేద్య స్థూలోత్పత్తి విలువతో పోలిస్తే ఎమ్ఎస్‌పీ (కనీస మద్దతు ధర) ప్రాతిపదికన సమీకరిస్తున్న ధాన్యాల విలువ చాలా తక్కువగా ఉంటోంది. ప్రభుత్వం క్రమక్రమంగా ప్రజా పంపిణీ వ్యవస్థల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ వైపు మొగ్గుచూపుతోంది. కాబట్టి, కనీస మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి ప్రభుత్వం నేరుగా సమీకరించే ధాన్యాల పరిమాణమూ ముమ్ముందు తగ్గే అవకాశం ఉంది. ఇది రైతు లోకానికి ఆందోళన కలిగించే విషయం. అందుకే ప్రభుత్వం కనీస మద్దతు ధరలపై మాత్రమే కాకుండా, ఏ పంటను ఎంత పరిమాణంలో కొనుగోలు చేయదలచామన్న విషయంలోనూ సముచిత నిర్ణయాలు ప్రకటించాలి. దళారుల పాలబడి ప్రజా పంపిణీ వ్యవస్థల ద్వారా పేదలకు చేరాల్సిన ధాన్యాలు పక్కదోవ పడుతున్నాయన్న కారణంతో ఎన్డీయే ప్రభుత్వం నగదు బదిలీ పద్ధతిని నెత్తికెత్తుకుంటోంది. ఈ క్రమంలో ఎమ్ఎస్‌పీ ప్రాధాన్యం ఏ మాత్రం తగ్గినా అది రైతులోకంలో గందరగోళానికి కారణమవుతుందని గుర్తించాలి. ఇప్పటివరకూ కనీస మద్దతు ధరకు పంటను అమ్ముకున్న రైతన్నలు ఆ సౌకర్యం కనుమరుగైతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. అదే జరిగితే దేశవ్యాప్తంగా పంటల సరళిలో అనూహ్య మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వంపై రైతాంగం ఎన్నో ఆశలు పెట్టుకొంది. సుస్థిర సేద్యానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన నిర్మాణాత్మక విధానాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉంది.

(రచయిత- సామాజిక ఆర్థిక విశ్లేషకులు)

### ఆదుకునే ఆరు మార్గాలు



1) సంస్థాగత సంస్కరణలపై దృష్టి సారించడం (ఉదాహరణకు- వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రతినిధుల ఎంపికలో రైతన్నలకు సంపూర్ణ స్వేచ్ఛ ప్రసాదించడం. 2) గ్రామీణ రహదారులను వ్యవసాయ విపణులతో అనుసంధానించడం, గిడ్డంగుల ఆధునికీకరణ, విత్తన శుద్ధి, కమతాలను నేల స్వభావాన్ని బట్టి భిన్న శ్రేణులుగా వర్గీకరించగల ప్రయోగశాలల ఏర్పాటు వంటివాటి ద్వారా మౌలిక సదుపాయాల కొరతతో సతమతమవుతున్న వ్యవసాయానికి కొత్త ఊపిరులూదడం. 3) పంట కాలనీల ఏర్పాటు. 4) దేశంలో సగటు భూ కమతాల పరిమాణం క్రమంగా కోసుకుపోవడం రైతుల సమస్యలకు ఒక కారణం. 1970-71లో 2.3 హెక్టార్లుగా ఉన్న రైతుల సగటు వ్యవసాయ భూమి, 2015-16 నాటికి 1.08 హెక్టార్లకు తగ్గిపోయింది. వ్యవసాయంలో సన్న, చిన్నకారు రైతుల వాటా 1980-81లో 70 శాతం. 2015-16 కల్లా అది 86 శాతానికి పెరిగింది. 5) రైతులకు మరింత అనుకూలమైన బీమా విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. దాంతోపాటు నగరాల్లోని బహుళ వాణిజ్య మాల్స్, సూపర్ బజార్లు వంటి అత్యాధునిక వ్యవస్థలతో రైతులోకానికి అనుసంధానం కల్పించాలి. 6) వ్యవసాయ ఎగుమతులకు దన్నుగా సృజనాత్మక విధానాలకు రూపుదిద్దాలి. సేద్య ఎగుమతులపై ఏ స్థాయిలో నిషేధం విధించినా దానివల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందని గుర్తించాలి.

# కాలానుగుణంగా మారక...

దేశంలో కమ్యూనిస్టు పార్టీల పతనం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమి గురించే సర్వత్రా చర్చ జరిగిందిగాని- ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు ఎదురైన దారుణ ఫలితాలపై ఎక్కడా పెద్దగా విశ్లేషణలు కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. స్వాతంత్ర్యానంతర తొలినాళ్లలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చెప్పుకోదగిన స్థాయిలోనే అస్తిత్వం చాటుకోగలిగింది. 1951-52లో జరిగిన మొట్టమొదటి లోక్‌సభ ఎన్నికల్లో 16 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ- 1962నాటికి సుమారు తొమ్మిది శాతం ఓట్లతో 29 స్థానాలు సొంతం చేసుకొంది. కమ్యూనిస్టులు రెండుగా విడిపోయిన తరవాత సీపీఐ, సీపీఐ(ఎం)లు 42 స్థానాల్లో విజయబావుటా ఎగరవేసినా- ఓట్లపరంగా అవి మొత్తంగా తొమ్మిది శాతం దగ్గరే ఆగిపోవడం గమనార్హం. ఆ తరవాత మూడు దశాబ్దాలపాటు అదే ధోరణి కొనసాగింది. 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇరు పార్టీలు గతంలో ఎన్నడూలేని స్థాయిలో 54 లోక్‌సభ స్థానాల్లో పాగా వేయగలిగాయి. ఓట్ల పరంగా మాత్రం ఏడు శాతానికే పరిమితం కావడం గమనించాల్సిన విషయం. ఆ తరవాత పరిస్థితి మరింత దిగజారింది. 2014లో ఇరు పార్టీలూ పదిసీట్లు మాత్రమే గెలుచుకొని- జాతీయ స్థాయిలో నాలుగుశాతం ఓట్లకు పడిపోయాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో వాటి పరిస్థితి ఇంకా క్షీణించింది. దేశవ్యాప్తంగా కేవలం అయిదు స్థానాలకు పరిమితమైన వామపక్షాలు, మొత్తంగా రెండు శాతం ఓట్లకు పరిమితమయ్యాయి. వామపక్షాల బలం కోసుకుపోవడానికి ప్రధానంగా పశ్చిమ్ బంగ, త్రిపురల్లో వాటి అస్తిత్వం కరిగిపోవడమే కారణం. కేరళలో కమ్యూనిస్టుల అస్తిత్వం తడవకో రకంగా మారుతోంది. పశ్చిమ్ బంగలో 2004 లోక్‌సభ ఎన్నికల్లో 32 సీట్లు 50 శాతం ఓట్లుగా ఉన్న వామపక్షాల శక్తి- తాజా ఎన్నికల్లో 6.28 ఓట్లు సున్నా సీట్లకు దిగజారింది.



సీతారాం ఏచూరి–సీపీఐ(ఎం)



సురవరం సుధాకర్‌రెడ్డి–సీపీఐ

## వామపక్షాలు - వైఫల్యాలు

ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులతో సహా అనేక రాజకీయ పార్టీలు తమను తాము పునరావిష్కరించుకొని ప్రజాక్షేత్రంలో బలం చాటుతున్నాయి. భారత్‌లో వామపక్షాల పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా సాగుతోంది. దశాబ్దాలనాటి సూత్రాలను, నినాదాలనే పట్టుకు వేలాడుతూ; పరిస్థితులకు అనుగుణంగా తమను తాము నవీకరించుకోకపోవడంతో ప్రజల్లో ఆ పార్టీలకు ప్రాధాన్యం తగ్గుతోంది. విపణి శక్తులు పుంజాలు తెంచుకున్న గుర్రాల్లా దౌడుతీస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో- ఇంకా పాత నినాదాలు, సూత్రావళికే కట్టుబాటు చాటుతూ వామపక్షాలు ముందుకు సాగడం ఎంతకూ అంతుపట్టని విధానం. ప్రధాన్ మంత్రి ముద్ర యోజన, ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన, జన్ ధన్ యోజన, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి కార్యక్రమాలవల్ల దేశంలో పేదలకు నేరుగా ఫలాలు అందుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి మేలు చేకూరుస్తున్న ఈ పథకాలను గుర్తించడానికే ఆయా పార్టీలు నిరాకరించడం అతిపెద్ద సమస్య. పేద వర్గాల్లోని వ్యాపార దృక్పథాన్ని, ఔత్సాహికతను వెలికితీసి సామాజికంగా, ఆర్థికంగా వారి జీవన గతిని మార్చేందుకు ఉద్దేశించిన సృజనాత్మక కార్యక్రమం ముద్ర యోజన. పెట్టుబడి సాయంకోసం అంగలార్చే పేద వర్గాలకు యాభై వేలనుంచి పదిలక్షల రూపాయల దాకా రుణం సమకూర్చి- ఆధునిక వ్యాపారవేత్తలుగా ఎదిగే క్రమంలో వారికి దన్నుగా నిలవడమన్నది విశిష్టమైన కార్యక్రమం. ముద్ర యోజన ద్వారా ఏదో ఒక స్థాయిలో ప్రయోజనం పొందినవారు దేశవ్యాప్తంగా అడుగడుగునా కనిపిస్తారు. దారిద్ర్యరేఖ దిగువన జీవిస్తున్న అనేకమందిలో ఈ కార్యక్రమం గుణాత్మక మార్పు తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందినవారిలో 70శాతం మహిళలే ఉండటం గమనించాల్సిన మరో కీలకాంశం. ముద్ర యోజన కింద రూ.7.23 లక్షల కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు ఈ ఏడాది మొదట్లో ప్రభుత్వం ప్రకటించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్‌ను సరఫరా చేసే మరో విశిష్ట కార్యక్రమం ఉజ్వల యోజన. ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ ఏడు కోట్ల కుటుంబాలు లబ్ధి పొందినట్లు అంచనా.

దేశవ్యాప్తంగా పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమమూ గణనీయమైన ఫలితాలు ఇచ్చింది. ఈ పథకాల్లో కొన్నింటిని అంతకుముందున్న ప్రభుత్వాలు ప్రవేశపెట్టినప్పటికీ- వాటి అమలు మోదీ జమానాలో వేగం సంతరించుకొన్న మాట వాస్తవం.

దేశంలోని మహిళలు, పిల్లల జీవన భద్రత, నాణ్యతకు భరోసా పలికి వారి గౌరవాన్ని ఇనుమడింపజేసిన కార్యక్రమాలివి. పేదలపాలిట పెన్నిధులైన ఈ తరహా కార్యక్రమాలను నిజానికి కమ్యూనిస్టులు స్వాగతించి, వాటి అమలుకు సహకారం అందించాలి. కానీ ఈ పథకాలపై వారు విమర్శలు ఎక్కుపెట్టడమే బాధాకరం. వామపక్షాల వైఖరి సరైనదా కాదా అన్నదానికి ఎన్నికల ఫలితాలే ప్రాతిపదిక. లౌకికవాదానికి సంబంధించి వామపక్షాల దృక్పథమూ క్రమంగా మారుతోంది. రాజీవ్ జమానాలో షాబానో కేసులో ముస్లిం మహిళల సాధికారతకోసం గట్టిగా నిలబడి, వారి తరఫున గళం విప్పిన వామపక్షాలు, ఇప్పుడు కనిపించడం లేదు. హిందూ వ్యతిరేకతే లౌకికవాదంగా పరిగణిస్తున్న పరిస్థితుల్లో ఆ పార్టీలు ఉన్నాయనిపిస్తోంది. ఇదే వైఖరిని కొనసాగిస్తే ముమ్ముందు ఆ పార్టీల బలం మరింత కొడిగట్టే అవకాశాలు కొట్టిపారేయలేనివి!

– ఎ.సూర్యప్రకాశ్

(రచయిత- ప్రసార భారతి ఛైర్మన్)

## ఈనాడు లేఖలు

### తెలుగు సంస్కృతిని కాపాడండి

తెలుగు రాష్ట్రాల విభజన జరిగినా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అకాడమీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలను ఇప్పటికీ విభజించకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. విభజన చట్టంలోని పదో షెడ్యూలు మేరకు వీటిని తప్పనిసరిగా విభజించాలి. అయితే ఈ చట్టాన్ని గాలికి వదిలేయడం దురదృష్టకరం. దీనివల్ల నవ్యాంధ్రకు తీరని నష్టం వాటిల్లుతోంది. రాజమహేంద్రవరంలో ప్రత్యేకంగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నా అమలుకు నోచుకోని దుస్థితి ఎదురవుతోంది. ఈ సంస్థలను వెంటనే విభజించి, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు మసకబారకుండా ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలి.

- వాండ్రంగి కొండలరావు, పొందూరు, శ్రీకాకుళం జిల్లా

### వీఐపీలకు పరిమితులు అవసరం

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు సామాన్య భక్తులు ఎన్నో వ్యయప్రయాసలతో కొండకు చేరతారు. గంటలు, రోజులు నిరీక్షిస్తారు. అదే సమయంలో రాజకీయ నాయకులు, ఉన్నతోద్యోగులు తరచూ తిరుమలకు చేరుతూ, వీవీఐపీ హోదాలో దర్శనానికి వస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కనుక ప్రముఖుల అధికారిక దర్శనాలకు టీటీడీ పరిమితులు విధించాలి. ఏడాదికో, రెండేళ్లకో ఒకసారి మాత్రమే అలాంటి అవకాశాన్ని కల్పించాలి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అనధికారికంగా తిరుమలను సందర్శించగలిగితే సామాన్యులు పడుతున్న బాధలపై వారికీ అవగాహన కలుగుతుంది. సమీప భవిష్యత్తులో దేవస్థానం ఈ తరహా మార్పులకు శ్రీకారం చుట్టాలి.

- కొండపల్లి శ్రీరామ్ కుమార్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా

## అంతర్యామి

### అయిదు ప్రశ్నలు

అయిదు ప్రశ్నలకు సరైన జవాబులు వెతికి పట్టుకోగలవాడే జ్ఞానవంతుడు. ఆ జవాబులకు తగినట్టుగా జీవించటమే బుద్ధిమంతుడి లక్షణం. నేనెవరు, నా లక్ష్యం ఏమిటి, ఈ లక్ష్యం చేరేది ఎలా, మార్గం ఏమిటి, వీటికి విరోధి ఎవరు? ఈ ప్రశ్నపంచకాన్ని అర్థపంచకం అంటారు. మొదటి ప్రశ్న సమాధానంపై మిగతా నాలుగు ప్రశ్నల జవాబులు ఆధారపడి ఉంటాయి.

నేను జీవుడిని, నాకు ఆధారం దేవుడు. నేను అస్వతంత్రుడిని, భగవంతుడు సర్వస్వతంత్రుడు అన్న ఎరుక కలగటమే తొలి ప్రశ్నకు జవాబు. మనం ఏమిటన్నది మొదట తెలుసుకోవటం స్వరూప జ్ఞానం. జీవుడినైన నేను దేవుడికి దూరమయ్యాను, తిరిగి చేరువ కావటం నా లక్ష్యం అన్నది రెండో ప్రశ్నకు జవాబు. ఇది ఫలస్వరూప జ్ఞానం.

ఈ లక్ష్యం భగవంతుడి అనుగ్రహంవల్లే నెరవేరాలి. మార్గదర్శనం చేయించగల సమర్థుడు... ఆయనను నమ్మి మనస్ఫూర్తిగా ఆదుకొమ్మని ఆకాంక్షిస్తే, ఏదో ఒక దారి కనిపించకపోదు. అది కర్మ కావచ్చు, భక్తి కావచ్చు, జ్ఞానం కావచ్చు. అర్హతకు తగిన మార్గం తప్పకుండా కనిపిస్తుంది. ఇది పరస్వరూప జ్ఞానం.

మార్గం అంటే ఉపాయం. ఏ మార్గంలో ఎలా వెళ్లాలో ముందుగా ఆలోచించి, అడుగు వేయడం చాలా అవసరం. చిత్తశుద్ధి, ఏకాగ్రబుద్ధి కలిగి, చేపట్టిన పనులు చేస్తే భగవంతుడు మెచ్చుతాడు. కృష్ణార్పణంగా చేసే కర్మలే నిష్కామ కర్మలు. 'కర్మ నీ వంతు, ఫలితం నా పూచీ' అని కృష్ణుడు చెప్పనే చెప్పాడు. నదులన్నీ సముద్రంలో చేరే చందాన ఆ కర్మలు మోక్ష ద్వారానికి దారి తీస్తాయి, దగ్గరికి చేరుస్తాయి. ఈ దారిలో ఎదురుపడే విరోధులు ఎవరు? అహంకార మమకారాలు, రాగద్వేషాలు, స్వపర భేదాలు. వీరందరూ ఇంటి దొంగలు. మనలోని అజ్ఞానపు చీకటి గది వీరి నివాసం. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహారాలు సాధనా రూప దీపాలు. వీటి వల్ల మనసుకు పట్టిన మకిలి దూరం అవుతుంది. మనసు నిలకడ ధారణ. తైల ధారలా సాగే మనోయానమే ధ్యానం. ధ్యానం పరాకాష్ఠ చెందడమే సమాధి. విరోధిని అధిగమించిన సమాధి అయిదో ప్రశ్నకు సమాధానం. అదే స్వస్వరూప జ్ఞానం. అంటే స్వతహాగా మనం అజ్ఞానులమని తెలుసుకోవటం. అజ్ఞానం తొలగితే అంతా జ్ఞానమయమే. శరణాగతికే మరో పేరు ఉపాయ స్వరూప జ్ఞానం.



భారత, భాగవత, రామాయణాలు జ్ఞాన భాండారాలు. నిత్యపారాయణ గ్రంథాలు కూడా. మనమేమిటో, మన స్వరూప, స్వభావాలు ఎలాంటివో, ఏ విధంగా మనం మన జీవితాలను మలచుకోవాలో, సర్వగమ్యమైన జీవిత పరమార్థం ఎలా సాధించాలో... వీటికి తగిన సమాధానాలు వాటిలో ఉన్నాయి. భారతం అంటే స్థూల శరీరం. భాగవతం సూక్ష్మశరీరం. రామాయణం కారణ శరీరం. భారతం చదివి మానవుడిగా, భాగవతం చదివి దేవుడిగా, రామాయణం చదివి ఆదర్శ మానవుడిగా మెలగటం నేర్చుకోవాలి. నేర్చినది జీవితానికి అనువదించాలి లేక ఆచరించాలి. అందుకే వ్యాస వాల్మీకులు వేదసారాన్ని సులభ సుందరంగా అక్షరానువాదం చేసి మనకు నిత్య సంసేవనంగా అందజేశారు. ఇహం లేనిది పరం దక్కదు. కర్మ చేయక జ్ఞానం దొరకదు. కర్మ జ్ఞానాలు భక్తిలో ఊరితేగాని పరిపూర్ణం కావు.

ప్రతి మనిషిలో మూడు భాగాలున్నాయి. ఒకటి పశుభాగం. రెండోది ప్రాణభాగం. మూడోది ఆత్మభాగం. శరీరం, ప్రాణం, ఆత్మ.. ఈ మూడూ మనుగడకు, అస్తిత్వానికి ఆధారభూతాలు. 'నేను జీవుడిని... నాకు ఆధారం ఆ దేవుడు' అన్న మొదటి సమాధానమే భవ్య దివ్య జీవన సంవిధానానికి మూలాధారం.

– ఉప్పు రాఘవేంద్రరావు

Eenadu epaper

# ఈనాడు సినిమా

## అప్పుడు ఇంకా అందంగా కనిపిస్తా!

కడుపు నిండా తిని, కంటినిండా నిద్ర పోతే... అమ్మాయిలు మరింత అందంగా ఉంటారని చెబుతుంటారు. గ్లామర్‌గా కనిపించాలంటే నిద్ర తప్పనిసరి. కానీ పూజా హెగ్డే మాత్రం మరోలా అంటోంది. 'నేను తక్కువ తిని, తక్కువ నిద్రపోతే అప్పుడు ఇంకాస్త అందంగా కనిపిస్తా' అంటోంది. ఈ వేసవిలో 'మహర్షి'తో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది పూజ. ప్రస్తుతం అల్లు అర్జున్‌తో కలిసి నటిస్తోంది. పూజ మాట్లాడుతూ "సెట్లో ఉన్నప్పుడు ఆకలి, నిద్ర.. వీటి గురించి అస్సలు పట్టించుకోను. ఉదయం ఏడింటికి సెట్‌కి వెళ్లి, అర్ధరాత్రి రెండింటి వరకూ పని చేసిన రోజులున్నాయి. ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని చెబుతుంటారు. కానీ నేను గంట సేపు కూడా నిద్రపోని సందర్భాలున్నాయి. మహా అయితే రోజుకి నాలుగు గంటలు పడుకుంటా. నిద్ర లేకపోయినా సరే... మరుసటి రోజు ఎలాంటి అలసట నాలో కనిపించదు. దానంతటికీ కారణం పనిపై నాకున్న ప్రేమే. జయాపజయాలతో సంబంధం లేకుండా నా వృత్తిని నేను గౌరవిస్తాను. ఆ గౌరవమే నన్ను నడిపిస్తోంద"ని చెప్పింది.


పూజా హెగ్డే


రాశీ ఖన్నా

## రోజూ పండగే

'సుప్రీమ్' కోసం జోడీ కట్టారు సాయిధరమ్ తేజ్, రాశీ ఖన్నా. ఆ చిత్రం విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి నటించనున్నారు. సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా గీతా ఆర్ట్స్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. మారుతి దర్శకుడు. కథానాయికగా రాశీఖన్నాని ఎంచుకున్నారు. 'ప్రతి రోజూ పండగే' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. నెలాఖరు నుంచి చిత్రీకరణ మొదలవుతుంది. తమన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే సంక్రాంతికి విడుదల చేయనున్నారు.

## పుట్టినరోజున చిరు కానుక


చిరంజీవి

చిరంజీవి నటించిన 151వ చిత్రం 'సైరా'. అమితాబ్ బచ్చన్, నయనతార, తమన్నా, విజయ్ సేతుపతి, జగపతిబాబు ప్రధాన పాత్రలు పోషించారు. సురేందర్ రెడ్డి దర్శకుడు. రామ్ చరణ్ నిర్మాత. చిత్రీకరణ దాదాపు పూర్తయింది. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా మొదలైపోయాయి. ప్రస్తుతం చిరంజీవి డబ్బింగ్ థియేటర్లో బిజీగా ఉన్నారు. అక్టోబరు 2న ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్నది దర్శక నిర్మాతల ఆలోచన. అందుకు తగినట్టుగానే నిర్మాణానంతర కార్యక్రమాల్ని వేగవంతం చేశారు. ప్రముఖ నాయిక అనుష్క ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించారు. ఇటీవలే ఆమెపై సన్నివేశాల్ని తెరకెక్కించారు. యుద్ధ సన్నివేశాలు, పోరాట ఘట్టాలకు ఎక్కువ ప్రాధాన్యమున్న చిత్రమిది. విజువల్ ఎఫెక్ట్స్ కోసం విదేశీ నిపుణుల సహకారం తీసుకుంటున్నారు. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ట్రైలర్‌ని విడుదల చేయనున్నారు. ఈలోగా కీలక పాత్రలకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌లను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు.


అలీ


బ్రహ్మానందం

## 'లయన్ కింగ్'కి గొంతిచ్చారు

ప్రఖ్యాత డిస్నీ సంస్థ నుంచి టూడీ యానిమేటెడ్ సినిమాగా 1994లో విడుదలైంది 'లయన్ కింగ్'. ఆ చిత్రం తాజాగా త్రీడీ యానిమేటెడ్ సాంకేతికతతో విజువల్ ఎఫెక్ట్స్ సొబగులద్దుకొని సరికొత్తగా ముస్తాబైంది. జులై 19న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ముఫాసా అనే సింహం, సింహం పిల్ల సింబ, ముంగిస టిమోన్, అడవి పంది పుంబా చుట్టూ సాగే కథ ఇది. తెలుగులో ఈ సినిమాకి ప్రముఖ హాస్యనటులు బ్రహ్మానందం, అలీ గాత్రదానం చేశారు. పుంబా పాత్రకి బ్రహ్మానందం, టిమోన్ పాత్రకి అలీ గొంతిచ్చారు. హిందీలో సింహం, సింహం పిల్ల పాత్రలకు షారుఖ్‌ఖాన్, ఆయన తనయుడు ఆర్యన్‌ఖాన్ గాత్రదానం చేశారు. "ప్రపంచ వ్యాప్తంగా అన్ని ముఖ్యభాషల్లో ఈ చిత్రం విడుదలవుతోంది. 'అవెంజర్స్: ఎండ్ గేమ్', 'అల్లాద్దీన్' తరహాలో 'లయన్ కింగ్' అలరిస్తుంద"ని డిస్నీ ప్రతినిధులు తెలిపారు.

## మరోసారి గుండెజారేలా


రాజ్‌తరుణ్

'గుండెజారి గల్లంతయ్యిందే'తో ఆకట్టుకున్న దర్శకుడు విజయ్‌కుమార్ కొండా. ఇప్పుడు రాజ్‌తరుణ్‌తో ఓ సినిమా చేయనున్నారు. కె.కె.రాధామోహన్ నిర్మాత. బుధవారం ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది. నిర్మాత మాట్లాడుతూ "కథాబలం ఉన్న సినిమాలనే మా సంస్థ రూపొందిస్తోంది. విజయ్ చెప్పిన కథ చాలా బాగా నచ్చింది. రాజ్ తరుణ్‌కే కాదు, మా సంస్థకూ ఇది గుర్తుండిపోయే చిత్రం అవుతుంది" అన్నారు. "దాదాపు మూడు సంవత్సరాల పాటు ఈ కథ కోసం కష్టపడ్డాను. 'గుండెజారి గల్లంతయ్యిందే' కంటే మంచి కథ కుదిరింది. ఆగస్టు నుంచి చిత్రీకరణ మొదలెడతామ"న్నారు దర్శకుడు. సంగీతం: అనూప్ రూబెన్స్, ఛాయాగ్రహణం: ఆండ్రూస్, మాటలు: నంద్యాల రవి

## విడుదలకు సిద్ధం

## బాలీవుడ్ అర్జున్ రెడ్డి వచ్చేస్తున్నాడు


'కబీర్ సింగ్'

షాహిద్ కపూర్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కబీర్ సింగ్'. కైరాఅద్వాణీ నాయిక. తెలుగులో ఘన విజయం సాధించిన 'అర్జున్ రెడ్డి'కి రీమేక్‌గా ఇది తెరకెక్కింది. మాతృకను తెరకెక్కించిన సందీప్ రెడ్డి వంగాయే రీమేక్‌కూ దర్శకత్వం వహించారు. టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ నిర్మించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమా విశేషాలివీ. షాహిద్, కైరా జంటగా నటించిన తొలి చిత్రమిది. తెలుగులో 'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ' చిత్రాల్లో నాయికగా అలరించిన కైరా బాలీవుడ్‌లో తొలిసారి పూర్తిస్థాయి నాయికగా నటించిన చిత్రమిది. షాహిద్‌కు తండ్రిగా వివేక్ ఒబెరాయ్ తండ్రి సురేష్ ఒబెరాయ్ నటించారు. మొదట ఈ చిత్రంలో కథానాయకుడిగా రణ్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్ పేర్లు వినిపించాయి. చివరకు ఆ అవకాశం షాహిద్‌ను వరించింది. తొలుత ఈ సినిమాకు టైటిల్‌గా 'అర్జున్ రెడ్డి' అనే పెట్టాలనుకున్నారట. అయితే తర్వాత 'కబీర్ సింగ్' పేరును ఖరారు చేశారు. నాయిక పేరును మాత్రం మార్చకుండా ప్రీతి అనే పెట్టారు. 'అర్జున్ రెడ్డి'లో కులం వేరన్న కారణంతో నాయిక తండ్రి ప్రేమను తిరస్కరిస్తాడు. అయితే రీమేక్‌లో హీరో పొగతాగే అలవాటు నచ్చక ప్రేమను తిరస్కరించేలా మార్చారట. ట్రైలర్ విడుదల తర్వాత ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.

**కబీర్ సింగ్ పేరుతో థియేటర్లు:** ఈ సినిమా ప్రచారం కోసం ఓ వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న పీవీఆర్ మల్టీప్లెక్సుల్లో.. 15 థియేటర్లను ట్రైలర్ విడుదల రోజు నుంచి 'కబీర్ సింగ్ కా థియేటర్' అని పేరు మార్చేశారు. వాటి లోపలి భాగాన్ని కబీర్ సింగ్ పాత్ర స్వభావానికి తగ్గట్టు తీర్చిదిద్దారు.

## సందీప్ కోసం అతిథులు


సందీప్ కిషన్, అన్యా సింగ్

సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'నిను వీడని నీడను నేనే'. అన్యా సింగ్ కథానాయిక. కార్తీక్ రాజు దర్శకుడు. దయా పన్నెం, సందీప్ కిషన్, వీజీ సుబ్రహ్మణ్యన్ నిర్మాతలు. జులై 12న విడుదలవుతోంది. ఈ చిత్రంలో దర్శకులు వి.ఐ.ఆనంద్, కార్తీక్ నరేన్, కథానాయిక మాళవిక నాయర్ అతిథి పాత్రల్లో నటించారు. "ఇటీవల విడుదల చేసిన రెండు పాటలకూ మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయ"ని చిత్రబృందం తెలిపింది. పోసాని, మురళీశర్మ, వెన్నెల కిషోర్, పూర్ణిమ భాగ్యరాజ్, ప్రగతి తదితరులు నటించారు. సంగీతం: తమన్

## నేనూ ఫస్ట్ ర్యాంక్ విద్యార్థినే


చేతన్ మద్దినేని

"ప్రతి ఒక్కరి జీవితంతో ముడి పడిన కీలకాంశంతో మా చిత్రం తెరకెక్కింద"న్నారు చేతన్ మద్దినేని. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఫస్ట్ ర్యాంక్ రాజు'. 'విద్య 100% బుద్ధి 0%' ఉపశీర్షిక. నరేష్ కుమార్ హెచ్.ఎన్ దర్శకుడు. మంజునాథ్ వి.కందుకూరు నిర్మాత. ఈ నెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చేతన్ మద్దినేని బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

● "తల్లిదండ్రులు తమ పిల్లల్ని వైద్యులుగానో, ఇంజినీర్లుగానో చూడాలనుకుంటారు. వారి కోరిక విద్యార్థుల జీవితాలపై చూపించే ప్రభావమేంటి? ర్యాంక్ రాకపోతే మానసికంగా ఎలా కుంగిపోతారనే విషయాలకి వాణిజ్యాంశాల్ని జోడించి తెరకెక్కించాం".

● "రాజు పాత్రలో నటించడం మంచి అనుభవం. విద్యావిధానం ఎలా ఉండాలో వినోదాత్మకంగా చెప్పాం. నరేష్ కుమార్ చిత్రాన్ని చక్కగా తీర్చిదిద్దారు. దర్శకుడు మారుతి మా కుటుంబ స్నేహితుడు. సినిమా ఇంత బాగా రావడానికి ఆయన స్క్రిప్ట్‌లో చేసిన మార్పులే కారణం".

● "నేనూ ఫస్ట్ ర్యాంక్ విద్యార్థినే. బీటెక్ చేశా. 'రోజులు మారాయి'తో అవకాశం ఇచ్చారు మారుతి. 'గల్ఫ్'తోనూ మంచి పేరొచ్చింది. 'ఫస్ట్ ర్యాంక్ రాజు'తో ప్రేక్షకులకు మరింత దగ్గరవుతా. రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి".

## కథానాయకుడు కావాలనే కల నెరవేరింది


రాహుల్ యాదవ్, సాయిధరమ్ తేజ్, నవీన్, స్వరూప్

నవీన్ పొలిశెట్టి, శ్రుతిశర్మ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'. స్వరూప్ ఆర్.ఎస్.జె దర్శకుడు. రాహుల్ యాదవ్ నక్కా నిర్మాత. ఈ నెల 21న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. కథానాయకుడు సాయిధరమ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై బిగ్ టికెట్‌ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "నవీన్ పొలిశెట్టి వీడియోల్ని ఏఐబీలో చూశా. మంచి నటుడు. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు" అన్నారు. నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ "మేం ట్రైలర్ విడుదల చేయగానే మెచ్చుకుంటూ ట్విటర్‌లో షేర్ చేశారు సాయి ధరమ్‌తేజ్. ఆయనకి కృతజ్ఞతలు. దర్శకుడు స్వరూప్ కథ సిద్ధం చేశాక చాలామంది హీరోలు ముందుకొచ్చినా, నాతోనే సినిమా చేయాలనుకున్నారు. కథానాయకుడు కావాలనే నా కల ఈ చిత్రంతో నెరవేరింది. ఆద్యంతం నవ్వించే పరిశోధనాత్మక చిత్రమిది" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కుటుంబ కథా థ్రిల్లర్ చిత్రమిది. కొంతమంది ట్రైలర్ చూసి 'చంటబ్బాయ్'లా ఉందన్నారు. అదొక క్లాసిక్ సినిమా. దాన్ని టచ్ చేయకూడదు. ఇది ఆ తరహాలో సాగే డిటెక్టివ్ సినిమా" అన్నారు. గౌతమ్ తిన్ననూరి మాట్లాడుతూ "కొత్త దర్శకులపై నమ్మకంతో సినిమా చేస్తుంటారు రాహుల్. ఆయనే నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చారు. మరింత మందిని పరిచయం చేయాలని కోరుతున్నా" అన్నారు. "పరిశ్రమకి ఐదుగురు దర్శకుల్ని పరిచయం చేయాలని అనుకొన్నా. 'మళ్ళీరావా'తో గౌతమ్ నాకు ఆత్మ విశ్వాసాన్నిచ్చాడు. ఈ సినిమాని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరుకుంటున్నా" అన్నారు నిర్మాత. ఈ కార్యక్రమంలో వెంకటేష్ మహా, మధుర శ్రీధర్‌రెడ్డి, మార్క్ కె.రాబిన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకి 'మల్లేశం' చేయూత


ఝాన్సీ, రాజ్ ఆర్, ప్రియదర్శి, మల్లేశం

'మల్లేశం' చిత్రం చూస్తున్నప్పుడు కన్నీటి పర్యంతమయ్యాను. ఈ చిత్రం చేనేత కార్మికులకి చేయూతగా నిలుస్తోంది. వాళ్లింకా ఎదుగుతారనే నమ్మకం మరింత ఎక్కువైంద"న్నారు చింతకింది మల్లేశం. ఆయన జీవిత కథే 'మల్లేశం' చిత్రంగా రూపుదిద్దుకుంది. మల్లేశం పాత్రలో ప్రియదర్శి నటించారు. రాజ్ ఆర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించారు. శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో విడుదల ముందస్తు కార్యక్రమం నిర్వహించారు. మల్లేశం మాట్లాడుతూ "నా జీవితాన్ని ఇతరులకి ప్రేరణ కలిగేలా దర్శకుడు తెరకెక్కించారు. భార్యాభర్తల అనుబంధాన్ని చూపిన విధానం బాగుంద"న్నారు. "మల్లేశం కథ ప్రపంచానికి చెప్పాలన్న దర్శకుడి కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఇలాంటి పాత్రని పోషించడం నా అదృష్టమ"న్నారు ప్రియదర్శి. రాజ్ ఆర్ మాట్లాడుతూ "నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే నా ప్రయత్నం పూర్తయింది. అందరికీ చేరువయ్యే చిత్రమవుతుందని నమ్ముతున్నా" అన్నారు. గోరటి వెంకన్న, శ్రీఅధికారి, వెంకటసిద్ధారెడ్డి, లక్ష్మణ్ ఏలే, ఝాన్సీ, చక్రపాణి ఆనంద, బాలు, మార్క్ రాబిన్‌తోపాటు చిత్రబృందం పాల్గొంది.

## అమలా పాల్ కొత్త సాహసం



పాత్రల విషయంలో సాహసాలు చేసే కథానాయికగా అమలాపాల్‌కి పేరుంది. కెరీర్ ఆరంభంలోనే ఆమె చేసిన కొన్ని పాత్రలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. తాజాగా మరో సాహసం చేసిందామె. తమిళంలో 'ఆడై' పేరుతో తెరకెక్కిన చిత్రంలో అమలా పాల్ నగ్నంగా నటించింది. తెలుగులో 'ఆమె' పేరుతో విడుదల కానున్న ఆ సినిమా టీజర్ ఇటీవలే విడుదలైంది. అందులో అమలా పాల్ కనిపించిన విధానం ఆసక్తి రేకెత్తిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఆ టీజర్ గురించి, అమలాపాల్ నటన గురించి చర్చ సాగుతోంది. అదృశ్యమైన ఓ అమ్మాయి చుట్టూ సాగే కథతో ఈ చిత్రం తెరకెక్కించినట్టు తెలుస్తోంది. రత్నకుమార్ దర్శకత్వం వహించారు.

Eenadu epaper

# మీరు ప్లాస్టిక్ తింటున్నారు!

## వారానికి 5 గ్రాములు, నెలకు పావు కిలో ప్లాస్టిక్ రేణువులు మనిషి దేహంలోకి!!

..అవును. మీరు చదువుతున్నది నిజం. మనకు తెలియకుండానే ప్లాస్టిక్ రేణువుల్ని తినేస్తున్నాం. ఎన్ని తింటున్నామో తెలుసా? వారానికి 5 గ్రాములు... అంటే ఓ క్రెడిట్ కార్డు బరువంత అన్నమాట! నెలకు దాదాపు పావు కిలో(250 గ్రాములు) తినేస్తున్నాం! మనకు తెలియకుండానే ఇదంతా జరిగిపోతోంది. కుళాయి నీళ్లు ప్రత్యేకించి, ప్లాస్టిక్ సీసాల్లో మనం తాగుతున్న నీళ్ల ద్వారా సూక్ష్మాతిసూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులు(మైక్రో ప్లాస్టిక్స్) మనిషి శరీరంలోకి ప్రవేశిస్తున్నట్లు ఆస్ట్రేలియాలోని న్యూక్యాజిల్ విశ్వవిద్యాలయ పరిశోధకులు గుర్తించారు. ఇదే కాదు.. చేపలు, నత్తగుల్లలు, బీరు, సముద్రపు ఉప్పు, ధూళి కణాల ద్వారానూ ప్లాస్టిక్ రేణువులు మన శరీరంలోకి వెళుతున్నట్లు కనుగొన్నారు. దాదాపు 52 అధ్యయనాలను సమీక్షించిన శాస్త్రవేత్తలు ఈ మేరకు నిర్ధారణలతో కొత్త నివేదికను తయారు చేశారు.



### మీకు తెలుసా?

- ప్లాస్టిక్ ఉత్పత్తి రెండు దశాబ్దాలుగా అనూహ్యంగా పెరిగింది. గత 20 ఏళ్లలో ఉత్పత్తిచేసిన ప్లాస్టిక్- మానవ జాతి చరిత్ర మొత్తంలో తయారైన ప్లాస్టిక్‌తో సమానం.
- ప్లాస్టిక్ పరిశ్రమ 2025 దాకా ఏటా 4% మేర వృద్ధి చెందుతుంది(గ్రాండ్ వ్యూ రీసెర్చ్ తాజా నివేదిక)
- తయారీరంగం, పరిశ్రమలు, 3డీ ప్రింటింగ్‌లో మైక్రోప్లాస్టిక్స్‌ను ఎక్కువగా వాడతారు.
- అన్ని రకాల ప్లాస్టిక్‌లూ చివరికి 75 శాతానికి పైగా వ్యర్థాలుగా మిగులుతున్నాయి. ఇందులో మూడోవంతు అంటే దాదాపు 10 కోట్ల టన్నుల్ని భూమిపై వ్యర్థాలుగా గుమ్మరిస్తున్నారు లేదా ప్రకృతిలో కలిపేస్తున్నారు. ఏటా కనీసం 24 లక్షల టన్నుల ప్లాస్టిక్ నదుల ద్వారా సముద్రంలో కలుస్తోంది.
- ఇదే పరిస్థితి కొనసాగితే.. 2025 నాటికి సముద్రాల్లో ప్రతి మూడు టన్నుల చేపలకు ఒక టన్ను ప్లాస్టిక్ ఉంటుంది(ఎల్లెన్ మెక్‌ఆర్థర్ ఫౌండేషన్ ప్రచురించిన తాజా నివేదిక).
- ప్రస్తుత నీటి శుద్ధి కేంద్రాల్లో సూక్ష్మస్థాయి ప్లాస్టిక్ రేణువుల్ని శుద్ధిచేసే సదుపాయం ఉండటం లేదు.

### మనిషికి ముప్పు ఎంత?

గాలి, నీరు, ఆహారం.. ఇలా ఏదో ఒక దానిద్వారా శరీరంలోకి వెళ్లిన ప్లాస్టిక్ రేణువులు దేహానికి ఎంతవరకు హాని చేస్తున్నాయనే దానిపై ఇప్పటిదాకా లోతైన పరిశోధనల్లేవు. అయితే భిన్న వాదనలు, సిద్ధాంతాలు మాత్రం వ్యాప్తిలో ఉన్నాయి.

- 150 మైక్రాన్ల(0.15 మిల్లీమీటర్లు) కన్నా పెద్దవైన ప్లాస్టిక్ రేణువులు జీర్ణంకాకుండా, రసాయనాల్ని విడుదల చేయకుండా శరీరం నుంచి బయటికి వచ్చేస్తాయి. అంతకన్నా చిన్న వాటితోనే దేహానికి ప్రమాదం.
- సూక్ష్మాతి సూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులు జీర్ణక్రియ సమయంలో విష తుల్య రసాయనాలను విడుదల చేయడంతో పాటు, పేగుల గోడల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. అయితే అవి రక్తంలో కలుస్తాయా? లేదా అన్న దానిపై నిర్ధారణలు లేవు.
- సూక్ష్మ ప్లాస్టిక్ చేపల మెదళ్లకి చేరిపోయి.. వాటి ప్రవర్తనను మార్చేసిన రుజువులూ ఉన్నాయి. మనిషి మెదడు కణజాలంలోకి ఇవి చొచ్చుకు వెళతాయా? అన్నది ఇంకా తేలలేదు.

### ఎలా నియంత్రించొచ్చు?

- ఒక్కసారికి మాత్రమే పనికొచ్చే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ సీసాలు కాకుండా మళ్లీ మళ్లీ వాడగలిగిన మందమైన వాటిని వినియోగించండి.
- పాలిస్టర్ జాకెట్లను సాధ్యమైనంత తక్కువగా ఉతకండి.
- ఇళ్లలో దుమ్ము పేరుకుపోకుండా చూసుకోండి.
- సాధ్యమైనంతవరకు శుద్ధిచేసిన ఉప్పునే వాడండి.
- కలుషిత నీరు తాగొద్దు.

-ఈనాడు ప్రత్యేక విభాగం

### శరీరంలోకి ఎక్కడ్నుంచి వెళుతున్నాయి?

**1 కలుషిత సముద్ర ఆహారం ద్వారా..**

సముద్రాలు, నీటి వనరులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయి. నీటిలో చేరిన చిన్న చిన్న ప్లాస్టిక్ ముక్కల్ని చేపలు తినేస్తున్నాయి. అలాంటి కలుషిత చేపల్ని తిన్న మనిషీ ప్లాస్టిక్ ముప్పు బారిన పడుతున్నాడు.



**2 ఇంటిలో దుమ్ము ద్వారా...**



మనం పీల్చే గాలి, ఇంట్లో పేరుకుపోయే దుమ్ము ద్వారా కూడా ప్లాస్టిక్ రేణువులు శరీరంలోకి వెళ్లిపోతున్నాయి. ఈ దుమ్ము ఎంత తీవ్రమంటే.. 20 నిముషాల సేపు భోజనానికి కూర్చుంటే కనీసం 114 ప్లాస్టిక్ రేణువులు మన భోజన ప్లేటులో పడతాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఏటా ఇవి 13 వేల నుంచి 68 వేల వరకు ఉండొచ్చని అంచనా.

**3 తాగునీటి ద్వారా...**



నదులు, ఇతరత్రా జల వనరుల్లో కూడా ప్లాస్టిక్ పోగైపోతోంది కాబట్టి.. సహజంగానే సూక్ష్మ రేణువులు తాగునీటి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ సీసా నీళ్లలో ఈ రేణువులు ఉంటున్నాయి.

**4 టైర్ల ద్వారా..**



దాదాపు 28% ప్లాస్టిక్ రేణువులు టైర్ల ద్వారా వస్తున్నాయి. ఇవి రోడ్లపై నుంచి కొట్టుకు వెళ్లి నీటి వనరుల్లో కలుస్తున్నాయి. ఆ నీటిని తాగిన వారి శరీరంలోకి వెళుతున్నాయి.

**5 పాలిస్టర్ జాకెట్ల ద్వారా..**



పాలిమర్‌తో తయారయ్యే పాలిస్టర్ జాకెట్ల ద్వారా రేణువులు ఎక్కువగా వస్తున్నాయి. ఈ జాకెట్లను ఉతికిన ప్రతిసారీ దాదాపు 1900 ప్లాస్టిక్ రేణువులు విడుదలవుతున్నాయి.

**6**

సముద్రపు ఉప్పును వినియోగించినపుడు కూడా మైక్రోప్లాస్టిక్ శరీరంలోకి ప్రవేశిస్తోంది.





**మైక్రో ప్లాస్టిక్ అంటే..**

- 1 మైక్రోమీటర్ నుంచి 5 మిల్లీమీటర్ల వరకు పరిమాణం ఉండే ప్లాస్టిక్ రేణువుల్ని మైక్రో ప్లాస్టిక్ అంటారు.
- 1 మైక్రోమీటర్ నుంచి 100 నానోమీటర్ల మధ్య ఉండేది సబ్ మైక్రోప్లాస్టిక్.

### ఆపండి.. ఈ ఘోరాన్ని!



"సముద్రాలు, జల వనరుల్ని ప్లాస్టిక్ కలుషితం చేయడమే కాదు, జలచరాల్ని చంపేస్తోంది. మనిషి జీవితానికీ ముప్పు తెస్తోంది. ఇది మన శరీరంలోకి వెళ్లకుండా నిరోధించాలంటే.. మిలియన్ల కొద్దీ టన్నుల ప్లాస్టిక్ ప్రకృతిలోకి చేరిపోకుండా ఆపడం ఒక్కటే పరిష్కారం

– మార్కో లాంబెర్టినీ(డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్)



"మనుషులకు ఈ ప్లాస్టిక్ విషతుల్యాల వల్ల ఎంతటి హాని జరుగుతుందో నిర్ధారించాల్సిన అవసరం ఉంది. దీని కోసం తక్షణం ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలి

– టి.పళనిస్వామి(యూనివర్సిటీ ఆఫ్ న్యూక్యాజిల్‌లో మైక్రోప్లాస్టిక్స్ నిపుణుడు)

## డిసెంబరులో కడప ఉక్కుకు శంకుస్థాపన..!

### రాజోలి రిజర్వాయరు భూమి పూజ కూడా

ఈనాడు, అమరావతి, కడప: ఎప్పటినుంచో డిమాండ్‌గానే మిగిలిన కడప ఉక్కు కర్మాగారానికి డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన నిర్వహించనుందా అంటే అవుననంటున్నాయి వైకాపా వర్గాలు. కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీని కేంద్రం అమలు చేయలేదు. దీంతో గత తెదేపా ప్రభుత్వమే కడప ఉక్కుకి శంకుస్థాపన చేసినా, ఆ కర్మాగారానికి ఇప్పటివరకూ ఎలాంటి అనుమతులూ లేవని వైకాపా వర్గాలు గుర్తు చేస్తున్నాయి. అందువల్ల అక్కడ కాకుండా కడప జిల్లాలోనే మరో చోట కర్మాగారం ఏర్పాటుకుగాను ఇప్పటికే రెండు మూడు ప్రాంతాలను పరిశీలించినట్లు పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఈ ఉక్కు కర్మాగారం ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఎంత అనేదానిపై సంప్రదింపులు జరుగుతున్నాయని, వీటిపై స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు.

#### పదేళ్ల తర్వాత రాజోలి

కడప, కర్నూలు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో 90వేల ఎకరాల కేసీ కెనాల్ ఆయకట్టును స్థిరీకరించేందుకు 3 టీఎంసీల సామర్థ్యంతో రాజోలి జలాశయం పనులకు కూడా డిసెంబరులోనే భూమి పూజ నిర్వహించనున్నట్లు వైకాపా వర్గాలు తెలిపాయి. 2008 డిసెంబరు 24న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ రిజర్వాయరుకు శంకుస్థాపన చేశారు. అప్పట్లో అనుమతులన్నీ ఈ ప్రాజెక్టుకు వచ్చినా ఆ తర్వాత ప్రభుత్వాలు పట్టించుకోలేదని వైకాపా నేతలు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబరులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ నిర్వహించనున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

## మంత్రి అనుచరులం.. మమ్మల్నే రుసుము అడుగుతారా?

### ● టోల్‌గేట్ సిబ్బందిపై వైకాపా నాయకుల దాడి

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా కృష్ణగిరి మండల పరిధిలోని అమకతాడు టోల్‌ప్లాజా వద్ద వైకాపా నాయకులు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో హల్‌చల్ చేశారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసేందుకు డోన్ నుంచి కొందరు పార్టీ నాయకులు వాహనాల్లో కర్నూలు బయలుదేరారు. డోన్ సమీపంలో ఉన్న టోల్‌ప్లాజా వద్ద వాహనాలకు రుసుము చెల్లించే విషయంలో సిబ్బందితో ఘర్షణ పడినట్లు టోల్‌ప్లాజా అధికారులు తెలిపారు. మంత్రి అనుచరులం.. మమ్మల్నే రుసుము అడుగుతారా అని సిబ్బందిపై దాడి చేసినట్లు వాపోయారు. దాడిలో టోల్‌ప్లాజాకు చెందిన రాజు అనే వ్యక్తి గాయపడ్డాడు.

## నాణ్యమైన భోజనం అందించాలి

### మంత్రి ఆదిమూలపు సురేష్

ఈనాడు, అమరావతి: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం పథకం కింద నాణ్యమైన భోజనం అందించాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదేశించారు. విజయవాడలో బుధవారం ఆయన విద్యాశాఖ అధికారులు, అక్షయపాత్ర ప్రతినిధులతో సమీక్షించారు. రాష్ట్రంలో మరో 108మండలాల్లో మధ్యాహ్న భోజనం సరఫరా చేసేందుకు ఇప్పటికే అక్షయపాత్ర ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు 26కేంద్రీయ వంటశాలలను నిర్మించాల్సి ఉంది. వీటిని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

## వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులపై మంత్రి సమీక్ష

ఈనాడు, అమరావతి: గ్రామాల్లో మెరుగైన తాగునీటి సరఫరాకు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'వాటర్ గ్రిడ్' పనులపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అప్పట్లో రూ.17,739 కోట్లతో ఇందులో పనులు ప్రతిపాదించి రూ.13,735 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. వివిధ జిల్లాల్లో ఇప్పటికే పనులు ప్రారంభించగా వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకొన్ని చోట్ల చేపట్టాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి రామచంద్రారెడ్డి వాటర్ గ్రిడ్ ఇంజినీర్లతో సమావేశమై ప్రాజెక్టుకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అవినీతి నిరోధక శాఖలో బదిలీలు

ఈనాడు, అమరావతి: అవినీతి నిరోధక శాఖలోని సీఐయూ విభాగంలో అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ.రమాదేవి బదిలీ అయ్యారు. ఆమెను పోలీసు ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఏసీబీ డీజీ కుమార్ విశ్వజిత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీబీ సీఐయూ విభాగం అధిపతిగా ఉన్న అదనపు ఎస్పీ కె.జగన్నాథ్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించి రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో సూచించారు. శ్రీకాకుళం రేంజి ఏసీబీ డీఎస్పీ కె.రాజేంద్రరావు, విశాఖపట్నం ఏసీబీ రేంజి డీఎస్పీ కే.వీ.రామకృష్ణప్రసాద్‌ను కూడా ఆ స్థానాల నుంచి బదిలీ చేసి..మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేశారు.

## ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాల జారీ

ఈనాడు, అమరావతి: విజయవాడలోని ఏపీ అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయాన్ని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కే.ఆర్‌ఎం.కిషోర్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఆన్‌లైన్‌లో ఫైర్ అటెండెన్స్ ధ్రువపత్రాలను జారీ చేసే విధానాన్ని, యోగా చికిత్స అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. ఆన్‌లైన్ విధానంలో ధ్రువపత్రాలు జారీ చేయటం వల్ల అగ్నిమాపక శాఖ ప్రజలకు మరింత చేరువయిందని వ్యాఖ్యానించారు. అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో కొమ్మ విరిగిపడి విద్యార్థి మృతి



తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చెట్టు కొమ్మ ఆరేళ్ల నిరుపేద బాలుడిని చిదిమేసింది. గుంటూరు జిల్లా తెనాలి పట్టణం మారీసుపేట మఠం బజార్‌లోని పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఈ విషాద ఘటన చోటు చేసుకొంది. ఈ పాఠశాలలో ఇదే ప్రాంతానికి చెందిన అన్నదమ్ములు మణికంఠ వెంకటసాయి నాలుగో తరగతి, యువ సందీప్ ఒకటో తరగతి చదువుతున్నారు. ప్రస్తుతం ఒంటి పూట బడులు కావటంతో మధ్యాహ్నం పిల్లలకు భోజనం పెట్టిన తర్వాత విడిచిపెట్టారు. అన్నదమ్ములు ఇదే ఆవరణలో ఉన్న పెద్ద జామాయిల్ చెట్టు వద్దకు వచ్చే సరికి సందీప్‌పై చెట్టుకొమ్మ ఒక్కసారిగా విరిగి పడింది. అవాక్కయిన ఉపాధ్యాయులు బాబును తీసుకుని వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. వైద్యులు చూసి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. దుర్ఘటనలో మణికంఠ సాయి, మరో పాప కూడా స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన విద్యార్థి కుటుంబాన్ని అంతులేని ఆవేదనకు గురి చేసింది. తల్లిదండ్రులు, తాత-అమ్మమ్మలు, ఇతర బంధువుల ఆవేదనను ఆపటం ఎవరి వల్లా కాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రాణం తీసిన తొక్కిసలాట

### ● తిరుమల ఎక్స్‌ప్రెస్ ఎక్కేటప్పుడు ప్రయాణికుల మధ్య తోపులాట ● తీవ్రగాయాల పాలై ఒకరి మృతి ● విశాఖ రైల్వేస్టేషన్‌లో ఘటన



రైలుకింద పడి తీవ్రగాయాల పాలైన రాజును ప్లాట్‌ఫామ్‌పై పడుకోబెట్టి సపర్యలు చేస్తున్న ప్రయాణికులు

విశాఖ రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాల్సిన ఓ వ్యక్తి రైలు కిందకు జారిపడి తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించాడు. విశాఖ జిల్లా రావికమతం మండలం కొత్తకోటకు చెందిన జనప రెడ్డి రాజు (39) తిరుమల వెళ్లేందుకు కుటుంబసభ్యులతో కలిసి బుధవారం విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. ఉదయం నుంచి రైలు కోసం స్టేషన్‌లో వందలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాశారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తిరుమల ఎక్స్‌ప్రెస్ స్టేషన్‌లోకి రాగానే రైల్లో సీటు దక్కించుకునేందుకు ప్రయాణికులు పరుగులు తీశారు. దీంతో సాధారణ బోగీల వద్ద తొక్కిసలాట జరిగింది. ఇద్దరు వ్యక్తులు రైలు కిందకు జారిపడిపోయారు. వారిలో ఒక వ్యక్తి జాగ్రత్తగా బయటకు వచ్చేశారు. రాజు మాత్రం ప్లాట్‌ఫామ్‌కు, రైలుకు మధ్యలోకి జారి పడిపోవడంతో అతని తలకు, నడుముకు బలమైన గాయాలయ్యాయి. స్టేషన్ అధికారులు, ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. ఆ వాహనం ఎంతకీ రాకపోవడంతో ఆటోలో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందినట్లు స్టేషన్ అధికారులు తెలిపారు. దీనిపై జీఆర్పీ పోలీసులు మాట్లాడుతూ రైలు అధిక రద్దీతో స్టేషన్ నుంచి బయలుదేరిందని, ఆ కుదుపులకు రైలు నుంచి జారిపడిన రాజుకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సన్యాసినాయుడు తెలిపారు.

#### ట్రాలీపైనే తరలింపు

ఏ1 కేటగిరీలో ఉన్న విశాఖ రైల్వేస్టేషన్‌లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే క్షతగాత్రుల్ని బయటకు తీసుకెళ్లేందుకు కనీసం స్ట్రెచర్ కూడా అందుబాటులో లేదు. బుధవారం నాటి ప్రమాదంలో క్షతగాత్రుణ్ని చివరికి స్టేషన్‌లో పార్శిల్ సామగ్రిని తరలించే ట్రాలీపైనే తీసుకెళ్లాల్సి వచ్చింది.



శునకం దాడిలో గాయపడిన ఆలీమ్

## శునకం దాడిలో బాలుడికి గాయాలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ఊరకుక్క దాడిలో ఐదేళ్ల బాలుడికి తీవ్రగాయాలైన సంఘటన చిత్తూరు జిల్లా చౌడేపల్లె మండలంలోని కొండామర్రి పంచాయతీ కోటూరులో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన సాధిక్ కుమారుడు ఆలీమ్(5) ఇంటి వద్ద ఆడుకుంటుండగా అక్కడి కోళ్లఫారం వద్దకు వచ్చిన కుక్క బాలుడిపై దాడికి పాల్పడి అతని చెంప భాగాన్ని కొరికి తీవ్రంగా గాయపరచింది. వెంటనే మదనపల్లె ఆసుపత్రికి తరలించారు.

## మరిదిని పెట్రోల్ పోసి తగలబెట్టిన వదిన

- ఆసుపత్రిలో మరణించిన యువకుడు
- కాపాడబోయిన ఆడపడుచూ మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: మరిదిపై వదిన పెట్రోలు పోసి నిప్పంటించగా తీవ్రగాయాలపాలైన అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అడ్డుకోబోయిన ఆడపడుచు కూడా మంటల్లో చిక్కుకుని దుర్మరణం పాలైంది. కృష్ణా జిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కానూరు గ్రామంలోని సనత్‌నగర్‌కు చెందిన ఎండీ ఖలీల్ వడ్రంగి పనులు చేస్తుంటాడు. వీరి ఇంటికి సమీపంలో అతడి వదిన కూడా నివసిస్తోంది. ఇటీవల ఖలీల్‌కు వివాహమైంది. అప్పటి నుంచి వదినతో మాట్లాడటం, కలవడం మానేశాడు. బుధవారం ఉదయం ఖలీల్ వదిన అతని ఇంటికి వచ్చింది. పెట్రోలు నింపిన ప్లాస్టిక్ డబ్బా, వెలిగించిన కాగడా పట్టుకొని ఖలీల్ పడకగదిలోకి వెళ్లి అతడిపై పెట్రోలు పోసింది. కాగడాను అతనిపైకి విసిరేసి తలుపులు బయట నుంచి బిగించి పరారైంది. క్షణాల్లోనే మంటలు ఖలీల్‌ను చుట్టుముట్టాయి. పక్కనే ఉన్న అతడి సోదరి హాజిని.. ఖలీల్‌ను కాపాడేందుకు ప్రయత్నించడంతో ఇద్దరు మంటల్లో చిక్కుకొని హాహాకారాలు చేశారు. ఈలోగా అతని తల్లి, భార్య అక్కడకు చేరుకొని తలుపులు తీశారు. అప్పటికే హాజిని (27) మంటల్లో కాలి సజీవ దహనమైపోయింది. తీవ్రగాయాలపాలైన ఖలీల్‌ను బంధువులు, స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిందితురాలిని వారు బుధవారం రాత్రే అదుపులోకి తీసుకొన్నట్లు తెలిసింది. వదినా మరిదుల మధ్య వివాహేతర సంబంధమే ఈ దారుణానికి కారణమని పోలీసులు తెలిపారు.

## ధర్నాకు అనుమతి నిరాకరణపై హైకోర్టుకు పౌరహక్కుల సంఘం

ఈనాడు, హైదరాబాద్: పౌరహక్కుల సంఘం నేతలైన ఆచార్య సోమసేన్, వరవరరావుల అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నాకు పోలీసులు అనుమతించడం లేదంటూ..ఆ సంఘం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాచౌక్ వద్ద ఆందోళన నిర్వహణకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తుపై ఇంకా నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేసింది. సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ్ రావు దాఖలుచేసిన పిటిషన్‌పై బుధవారం జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వి.రఘునాథ్ వాదనలు వినిపిస్తూ, నిరసన తెలిపే అవకాశాన్ని ప్రభుత్వం తమకు ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.శరత్‌కుమార్ స్పందిస్తూ, దీనిపై వివరణ ఇవ్వడానికి గడువు కావాలని కోరారు. విచారణ గురువారానికి వాయిదాపడింది.



అంతర్జాతీయ యోగా దినోత్సవం(జూన్ 21)ను పురస్కరించుకుని తూర్పు నౌకాదళం సన్నాహక విన్యాసాలు చేపట్టింది. దీనిలోభాగంగా నేవీలోని అన్ని నౌకలపై, ఉద్యోగుల నివాస ప్రాంతాల్లోనూ సంబంధిత సిబ్బంది బుధవారం ఉదయం ప్రత్యేక విన్యాసాలు సాధన చేసినట్లు నేవీ వర్గాలు తెలిపాయి.
–న్యూస్‌టుడే, గాజువాక (విశాఖపట్నం)

## రాష్ట్రంలో 32,177 పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా 32,177 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటో తరగతి నుంచి ప్రారంభించాలని, విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను అందించాలని అధికారులను ఆదేశించారు. గతేడాది ప్రారంభించిన 7,529 పాఠశాలల్లో రెండో తరగతి ఆంగ్ల మాధ్యమం తరగతులు ప్రారంభించాలన్నారు. మొత్తంగా 39,706 పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన సాగనుంది. ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు ఈ మేరకు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం లేదని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి.

## 28 ఇంజినీరింగ్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు నిలిపివేత

ఈనాడు, అమరావతి: జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం, కాకినాడ పరిధిలో 28 ఇంజినీరింగ్ కళాశాలలకు అనుబంధ గుర్తింపును నిలిపివేశారు. గత మూడు, నాలుగేళ్లుగా అనుబంధ గుర్తింపు రుసుములను చెల్లించని నేపథ్యంలో వర్సిటీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. అనంతపురం వర్సిటీ పరిధిలో 25కళాశాలల గుర్తింపును నిలిపివేస్తున్నట్లు కళాశాలల జాబితాను ఉన్నత విద్యామండలికి పంపించారు. కాకినాడ వర్సిటీ పరిధిలోని మూడు కళాశాలల అనుబంధ గుర్తింపు రుసుము బకాయిలు రూ.13కోట్లు వరకు పేరుకుపోయాయి. దీనిపై నిర్ణయం కోసం జేఎన్‌టీయూ కాకినాడ ప్రభుత్వానికి లేఖ రాసింది. గత మూడేళ్లుగా ఈ మూడు కళాశాలలు అనుబంధ గుర్తింపు రుసుములు చెల్లించకపోయినా అనుమతులు ఇవ్వడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

Eenadu epaper

